మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట







## మార్చిలోనే..

# మండుతోంది!

### 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత , మధ్యాహ్నం ఉక్కపోత

### మరోవైపు కరెంటు తో బెంబేలెత్తిపోతున్న ప్రజలు

**మహబూబ్‌గర్ బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త :** ఉమ్మడి పాలమూరు జిల్లాలో మార్చిలోనే ఎండలు భగభగ మండు తున్నాయి. ఉష్ణోగ్రతలు 40 ది దాటి ప్రజలను బెంబేలెత్తిస్తు న్నాయి. మార్చి మొదటి, రెండో వారంలోనే ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో అప్పుడే వాడగాలులు వీస్తున్నాయి. నెలాఖరు వరకు ఎండల తీవ్రత మరింత పెరగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దీనివల్ల వడదెబ్బ, ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆదివారం వివిధ జిల్లాల్లో నమోదైన ఉష్ణోగ్రత వివరాలు..**

| జిల్లా | ఉష్ణోగ్రత |
|---|---|
| మహబూబ్‌నగర్ | 39.9 |
| నాగర్ కర్నూల్ | 40.0 |
| వనపర్తి | 38.6 |
| జోగులాంబ గద్వాల | 39.1 |
| నారాయణపేట | 40.04 |

వృద్ధులు, చిన్నపిల్లలు.. వృద్ధులు చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలని వైద్యులు సూచిస్తు న్నారు. అవసరమైతే తప్ప బయటకు తీసుకువెళ్లొద్దని చెబుతున్నారు. తప్పనిసరి బయటికి వెళ్లాల్సి వస్తే ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బాడీ డిహైడ్రేట్ కాకుండా నిమ్మరసం కొబ్బరి బొండం లాంటివి తరచూ సేవిస్తుండాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాధ్యమైనంతవరకు ప్రజలు బయటకు వెళ్లకుండా ఉండాలని చెబుతున్నారు. హైటెక్ కి వెళ్లేటప్పుడు టోపీ గొడుగు తప్పనిసరి ధరించాలన్నారు. వడగాలను విచ్చే అవకాశం ఉన్నందున బయటకు వెళ్ళొద్దని హెచ్చరిస్తున్నారు.

**శీతల పానియా కేంద్రాలకు భలే డిమాండ్..**

ఎండ తీవ్రత పెరగడంతో శీతల పానీయ కేంద్రాలకు డిమాండ్ పెరిగింది. నిమ్మ సోడా నిమ్మరసం ఒక గ్లాసు రూపాయలు 20 కి విక్రయిస్తున్నారు. పండ్ల రసాలు రూపాయలు 40 నుంచి 120 దాకా గ్లాసు విక్రయిస్తున్నారు. దారి పొడవునా చౌరస్తాల వద్ద నిమ్మరసం కేంద్రాలు సోడా బండ్లు జ్యూస్ పాయింట్లు పెద్ద ఎత్తున వెలిసాయి.

### మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో

## 7 మంది నిందితుల రిమాండ్

**మద్దూరు, మార్చి 29 ప్రభాతవార్త :** మద్దూరు మండలం మోమినపుర్ గ్రామంలోని శ్రీబీశీ పాఠశాలలో మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో మొత్తం 7 మంది నిందితులను పోలీసులు రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్పీ డా.వినీత్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎ1 చండేపల్లిస్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పెదిర పాడు గ్రామానికి చెందిన ఇతను తన అధికారాన్ని దుర్వినియోగం చేసి బాలికతో అనుచితంగా ప్రవర్తించినట్లు సిసి కెమెరాలలో నమోదు కాగా సిసికెమెరాలు ఎ2 గుర్నాథ్‌రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఏర్పాటు చేసి ఆ వీడియోను ఎ3 కర్ని చెన్నకేశవులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు దాచిపెట్టి ఇతర నిందితులు ఎ4 గుల్ల రవికుమార్, ఎ5 బి.ఆనంద్, ఎ6 విజయ్‌కుమార్, ఎ7 మేకల రవి సాక్ష్యాలను దాచిపెట్టడం, వీడియోను అనధికారికంగా పంచుకోవడంలో అదే గ్రామంలో డబ్బులకు రాజీ ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు పాల్పడినట్లు తెలిపారు. ఈకేసు విచారణ డీఎస్పీ నల్లపు లింగయ్య చేపట్టగా అట్టి మైనర్ బాలికపై ప్రధాన నిందితుడు పాలు మార్లు అత్యాచారానికి పాల్పడి నాడని విచారణలో వెల్లడైంది, అతనిపై, అతనికి సహకరించిన వ్యక్తులపైపోక్సో, ఐటీ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేసి సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని మొత్తం 7 మందిని రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నారాయణపేట జిల్లాలో, విద్యాసంస్థల్లో విద్యార్థులు భద్రత అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నామని, ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా అత్యవసర సమయంలో డయల్ 100 కి లేదా 112,1098 కి తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమస్యలను చట్టపరంగా పరిష్కరించకుండా స్వయంగా రాజీ ప్రయత్నాలు చేయడం లేదా నేరాలను దాచిపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్రమైన నేరాలుగా పరిగణించి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ

### జాతీయ లోక్ అదాలత్‌కు

## భారీ స్పందన

**3,416 కేసుల పరిష్కారం**

**సైబర్ బాధితులకు రూ.42,97,445**

**నగదు తిరిగి అందజేసిన మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు**

**అభినందించిన మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 29 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారంలో విశేష ఫలితాలు సాధించబడినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో ఉన్న మొత్తం 3,416 కేసులు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు. వాటిలో: ఐపీసీ కేసులు -524డీడీ కేసులు-794ఈ పెట్టీ కేసులు - 1,979సైబర్ క్రైమ్ కేసులు - 119ఈ కేసుల పరి ష్కారంతో బాధితులకు తక్షణ న్యాయం అందించడంతో పాటు, కోర్టులపై ఉన్న భారం కూడా తగ్గినట్లు ఎస్పీ వెల్లడించారు.జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, వేగవంతంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రజలకు సమయం,ధనం ఆదా అవుతుందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఈ విధమైన అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయవాదులు,పోలీసు అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖలందరికీ జిల్లాఎస్పీ అభినందనలు తెలిపారు.



ఎస్పీ జానకి ధరావత్

### ఇందిరమ్మ ఇండ్లను, నర్సరీలను

## పరిశీలించిన అదనపు కలెక్టర్



లబ్ధిదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**గండీడ్ మార్చి 29, ప్రభాతవార్త:** గండీడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను, నర్స రీల పురోగతిని ఆదివారం మహబూబ్ నగర్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. మండలంలోని జానం పల్లి. అసిరెడ్డిపల్లి. గండీడ్. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. మంజుల, సూపరింటెండెంట్ హరిచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### నీటి బకెట్‌లో పడి

## రెండేళ్ల చిన్నారి బాలిక మృతి

**భూత్పూర్,మార్చి 29,ప్రభాతవార్త :** ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు నీటి బకెట్‌లో పడి రెండేళ్ల చిన్నారి బాలిక మృతి చెందిన విషాదరకర సంఘటన భూత్పూర్ పట్టణంలోని నాల్గోవార్డు ఇందిరానగర్ కాలనీలో చోటు చేసుకుంది.పట్టణానికి చెందిన కటిక ఖాజ మనుమరాలు జువేరియా(2) ఆడుకుంటూ నీటి బకెట్ వద్దకు వెళ్లి బకెట్‌ను పట్టుకుని ఆడుకునే క్రమంలో ప్రమాదవశాత్తు బకెట్ బోర్లాపడి తలమొఖం నీటిలో ఉండి ఊపిరాడక మృతిచెందినట్లు స్థానికులు చెబుతున్నారు.నిమిషాల్లోనే నీటి బకెట్‌లో పడి విగతజీవిగా మారిన చిన్నారి జువేరియాను చూసి తండ్రి మహమూద్,తల్లి బంధువులు,స్థానికులు కన్నీరుమున్నీటి పర్యంతమయ్యారు.

## మరో అమర్నాథ్ యాత్ర సలేశ్వరం

- 25 ప్రత్యేక బస్సులు ఏర్పాటు
- ఆర్టీసీ ప్రయాణం క్షేమం సురక్షితం
- ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద ఆదివాసుల సమ్మక్క సారక్క సలేశ్వరం జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ బతావత్ సంతోష్ ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం చేశామని నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్ యాదయ్య అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరో అమర్నాథ్ యాత్ర అని పిలువబడే సలేశ్వరం జాతరకు వివిధ జిల్లాల నుంచి రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో శివయ్యను దర్శించుకోవడానికి సలేశ్వరం వెళ్లడం జరుగుతుందని భక్తుల సౌకర్యార్థం నాగర్‌కర్నూల్ డిపో నుంచి ఒకటి తారీకు నుంచి మూడో తారీకు వరకు 25 ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దక్షిణ భారతదేశంలో తెలంగాణ అమర్నాథ్ యాత్రగా పిలువబడుతున్న ఈ సాహస యాత్రకు రాష్ట్ర నలమూలల నుండే కాక రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల మంది భక్తులు ప్రకృతి ప్రేమికులు చిన్న పెద్ద అనే తేడా లేకుండా శివయ్యను దర్శించుకుంటారన్నారు. అమర్నాథ్ యాత్ర మంచు కుండలల్లో కొనసాగితే, ఈ యాత్ర మాత్రం అడవులు, కొండలు, గుట్టలు లోయలు మార్గంలో సలేశ్వరం జాతర జరుగుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షి తం, క్షేమమని డిపో మేనేజర్ యాదయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ జోగమ్మ, ట్రాఫిక్ ఇంచార్జ్ యాదయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సలేశ్వరం యాత్ర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్ యాదయ్య

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు..

### ప్రభుత్వం స్పందించకుంటే ఆమరణ దీక్షకు కూర్చుంటాం..

### జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి

**జడ్చర్ల,మార్చి 29, ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌తో పాటు కొల్లూరు గ్రామాన్ని మండలంగా జడ్చర్ల రూరల్,అర్బన్ మండలాలుగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ చేస్తూ జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో తేదీ 30న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వటంతో అసెంబ్లీకి తరులుతున్న నాయకులను జడ్చర్ల పోలీసులు అరెస్టు చేశారు. జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కో ఆర్డినేటర్లు డా. వద్యావత్ రమేష్ నాయక్, బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ పాలకులకు అరెస్టుల మీద ఉన్న సోయి అభివృద్ధి మీద ఉంటే బాగుంటుంద న్నారు. జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమి తి కో ఆర్డినేటర్లు డా. వద్యావత్ రమేష్ నాయక్, బూరుగుపల్లి కృష్ణ యాదవ్,నాయకులు లోకేష్ నాయక్,నడిమింటి శ్రీనివాస్,కృష్ణ యాదవ్, బుడ్డోళ్ళ భీమ్ రాజ్ ను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం అత్యంత దారుణమని రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని తెలిపారు. అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని,అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎన్ని అరెస్టులు చేసినా,ఎంత కట్టడి చేసినా జడ్చర్ల నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ హోదాతో పాటు కొల్లూరు గ్రామాన్ని మండలంగా జడ్చర్ల రూరల్,అర్బన్ మండలాలుగా సాధించేవరకు ఉద్యమం ఆగదని మరింత ఉదృతంగా ఉద్యమిస్తామని జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధనకై కంకణ బద్దులమై ఉంటామని ప్రభుత్వం,పాలకులు వెంటనే స్పందించి జడ్చర్ల రెవెన్యూ డివిజన్ తో పాటు కొల్లూరు గ్రామాన్ని మండలంగా జడ్చర్ల రూరల్,అర్బన్ మండలాలుగా ఏర్పాటు చేయాలి లేకపోతే ఆమరణ నిరాహార దీక్షతో పాటు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలకు సైతం వెనకాడబోమని హెచ్చరించారు.



అరెస్టయిన జడ్చర్ల రెవెన్యూ డివిజన్ సాధన సమితి

### రాష్ట్రస్థాయిలో

## పియూ విద్యార్థుల సత్తా

### రాష్ట్రస్థాయి యూత్ పార్లమెంటులో రాణించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**మహబూబ్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త :** సామాజిక అంశాలపై ఆసక్తి.. వేదిక భయం లేకుండా మాట్లాడే ధైర్యం. ఆహుతులను మెప్పించగలిగే సత్తా యువత సొంతం. ఆ కోవకు చెందిన ఎంతో మంది అవకాశాలను అందిపుచ్చుకొని వివిధ సందర్భాల్లో సత్తా చాటుతున్నారు. ఈ నెల 28, 29 తేదీల్లో హైదరాబాదులోని ఎంసిఆర్‌హెచ్‌ఆర్ డి ఐ లో మేర యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంటు 2026 యూనియన్ బడ్జెట్ అంశంపై తెలంగాణ స్టేట్ లెవల్ పోటీల్లో పలువురు పాలమూరు యువతీ యువకులు ప్రత్యేకంగా నిలిచారు. పార్లమెంట్లో బడ్జెట్ అంశంపై ప్రసంగించారు. జిల్లా స్థాయిలో వివిధ దశల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎంవీఎస్ డిగ్రీ కళాశాల బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని తనీష, పాలమూరు యూనివర్సిటీ బీఫార్మసి తృతీయ సంవత్సరం విద్యార్థిని వైష్ణవి, బీఫార్మసీ థర్డ్ ఇయర్ విద్యార్థిని సనా, ఎంబీఏ సెకండ్ ఇయర్ విద్యార్థి నానిప్రసాద్, ఎంబీఏ సెకండ్ ఇయర్ విద్యార్థిని ఆర్.మేఘన ప్రసంగించారు. రాష్ట్రస్థాయిలో పాలమూరును ప్రత్యేకతను చాటిన విద్యార్థులను పీయూ ఎన్ఎస్ఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ డా.కె. ప్రవీణ, పీయూ వీసీ శ్రీనివాస్, రిజిస్ట్రార్ రమేష్ బాబు, తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. త్వరలోనే జాతీయ స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు పీయూ అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా యూత్ పార్లమెంటుకు - మిగతా4లో..

# అర్థాంతరంగా నిలిచిన జిల్లా రోడ్డు

- రోడ్డుపై తేలిన కంకర ,వాహనచోదకుల అవస్థలు
- మట్టి,దుమ్ముతో వేసారుతున్న అమిస్తాపూర్ ప్రజలు
- కొందరి అభ్యంతరాల వల్ల ఆగిందన్న ఈఈ

**భూత్పూర్,మార్చి 29,ప్రభాతవార్త :** భూత్పూర్-మహబూబ్‌నగర్ జిల్లా నాలుగు లేన్‌ల 167 జాతీయ రొడ్డు మరీ అధ్వాన్నంగా మారింది.ముఖ్యంగా అమిస్తాపూర్‌లోని ఐదారు వందల మీటర్ల రొడ్డు మరీ దారుణంగా ఉంది. భూత్పూర్ నుంచి కొడంగల్,తాండూరు మీదుగా కర్నాటకలోని చించోలి వరకు రొడ్డును రు.1.336కోట్లతో దాదాపు 102కిలోమీటర్ల నాలుగు లేన్‌ల 167హైవే రొడ్డు విస్తరణ నిర్మాణ పనులు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ 2023లో చేపట్టింది. గడిచిన మూడేళ్లుగా సాగుతున్నాయి.అయితే మన జిల్లా మహబూబ్‌నగర్‌కు సంబంధించి 42కిలోమీటర్ల రొడ్డు భూత్పూర్-దుద్యాల వరకు రొడ్డు నిర్మాణ పనులు సాగుతున్నాయి.ఇందులో భాగంగా బైపాస్‌తో సహా పాలమూరు యూనివర్సిటీకి సమీపంలో కొత్త ఫైఓవర్ బ్రిడ్జి పనులు చురుకుగా సాగుతున్నప్పటికీ అమిస్తాపూర్‌లో ఓ సామాజిక వర్గానికి చెందిన గ్రేవ్‌యార్డు ఉండడంతో దాని నిర్వహకులు కొందరు విస్తరణ పనులకు అభ్యంతరాలు తెలిపినట్లు తెలుస్తోంది.ఈ గ్రేవ్‌యార్డు రొడ్డు దూరం కేవలం 100మీటర్లే అయినప్పటికి,అభ్యంతరాల వల్ల పట్టణంలోని దాదాపు 500మీటర్ల దూరం రొడ్డు విస్తరణ పనులు అర్థాంతంగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది.దీంతో భూత్పూర్ నుంచి మహబూబ్‌నగర్‌కు వెళ్లే ఆర్టీసీబస్సులు,ఆటోలు,లారీలు,కార్లు,ద్విచక్రవాహన చోధకులతో పాటు పాదచారులు కంకర రొడ్డుపై వెళ్తుండడంతో మొనతేలిన కంకర,దుమ్ము,ధూళీలతో వాహనదారులతో పాటు అమిస్తాపూర్ పట్టణ ప్రజలు,పాదచారులు విసిగి వేసారుతున్నారు.ఏళ్ల తరబడి ఈ తంతు కొనసాగుతుండడంతో అమిస్తాపూర్ పట్టణంలో రొడ్డు నాలగైదు చోట్లు మలుపులు తిరిగి వెళ్లాల్సి వస్తుండడంతో తరచూ ప్రమాదాలు జరగుతున్నాయని,దుమ్ము,ధూళీల వల్ల తమ ఆరోగ్యాలు పాడవుతున్నాయని రొడ్డుకానుకుని ఉన్న అమిస్తాపూర్ పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నాళ్లీ నరకయాతనంటూ వాహన చోధకులు ముఖ్యంగా దిచక్రవాహన చోధకులు తలలు బాదుకుంటున్నారు. భూత్పూర్ నుంచి దుద్యాల వరకు రొడ్డు విస్తరణ పనులు చకచకా జరుగుతున్నప్పటికీ అమిస్తాపూర్ పట్టణంలో కొందరి అభ్యంతరాల వల్ల పట్టణంలోని దాదాపు ఐదొంద మీటర్ల మేర రొడ్డు పనులు నిలిచిపోయినట్లు తెలిసింది.ఈ ఐదారు వందల మీటర్ల రొడ్డులో ముఖ్యంగా అమిస్తాపూర్‌లో ఉన్న ఓ ప్రముఖ పత్రిక ఎడిషన్ ఆఫీస్ నుంచి 500నుంచి 600మీటర్ల వరకు భూత్పూర్‌కు వచ్చే రొడ్డు పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఒక రోజుకాదు..ఒక నెల కాదు,,ఒక ఏడాది కాదు,,,ఏకంగా మూడేళ్ల నుంచి ఈ విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయని,కంకర రొడ్డుపై వాహనాలను తోలడం ఓ అగ్ని పరీక్షగా మారిందని వాహనచోదకులు పలువురు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ఈ రొడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడం పట్ల కొందరు స్థానికులు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినట్లు కూడా తెలుస్తోంది.



అమిస్తాపూర్ పట్టణంలో కంకర తేలిచిన రోడ్డు

**100మీటర్ల రొడ్డు కోసం**

**500మీటర్ల రొడ్డు పనులు నిలిచిపోయాయి :**

**-జాతీయ రహదారులశాఖ ఈఈ రమేష్**

భూత్పూర్-చించోలి వరకు 167 నెంబరు జాతీయ రహదారి నాలుగు లేన్ల రొడ్డు విస్తరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని,అమిస్తాపూర్ పట్టణంలో రొడ్డుకానుకుని గ్రేవ్‌యార్డు ఉన్నందున నిర్వహకులు కొందరు అభ్యంతరాలు తెల్పడంతో పట్టణంలో దాదాపు 500మీటర్ల మేర రొడ్డు పనులు ఆపాల్సి వచ్చిందని ఈఅంశమై జిల్లాఉన్నతాధికారులకు సమాచారమిచ్చామని, వీలైనంత త్వరలో సమస్య పరిష్కారమౌతుందని జాతీయ రహదారులశాఖ ఈఈ రమేష్'ప్రభాతవార్త' ప్రతినిధికి వివరణిచ్చారు.రొడ్డు విస్తరణ సాధారణంగా 30మీటర్లుంటుందని,అయితే పట్టణపరిధినిబట్టి దాన్ని 20కి కుదించి నిర్మాణ పనులు చేపడతామని,రొడ్డు మధ్య నుంచి 10మీటర్లను ప్రమాణికంగా తీసుకుని విస్తరణ పనులు చేపడతామని వివరించారు.ఇందులో 9మీటర్ల రొడ్డు,ఒక మీటరు సైడ్లకు విడిచి రొడ్డు విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.హైవే పనులు చాలా చురుకుగా సాగుతున్నప్పటికీ అమిస్తాపూర్ పట్టణంలో రొడ్డుకానుకుని గ్రేవ్‌యార్డు,దర్గా ఉండడంతో నిర్వహకులతో మాట్లాడి పనులు చేపట్టినట్లు చెప్పారు.అయితే గ్రేవ్‌యార్డుతోపాటు మరికొందరు డ్రేనేజీ కాల్వల నిర్మాణాలకు కొందరు అభ్యంతరాలు తెల్పుతుండడంతో పనులు ఈ వంద మీటర్ల మేర నిలిచిపోయాయని,ఈవంద మీటర్ల కారణంగా పట్టణంలోని 500మీటర్ల రొడ్డు వస్తరణ పనులు ఆపాల్సి వచ్చిందని పేర్కొన్నారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలతో పాటు హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,త్వరలో పరిష్కారం లభిస్తుందని, పనులు కొనసాగిస్తామని హైవేస్ ఈఈ రమేష్ స్పష్టం చేశారు.

## ఆస్తిపన్ను చెల్లించి.. అభివృద్ధికి సహకరించండి

**మున్సిపల్ కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్**



టాక్స్ చెల్లిస్తున్న దుకాణదారులు

**జడ్చర్ల, మార్చి 29, ప్రభాతవార్త :** ఆస్తిపన్ను ప్రతి ఒక్కరూ చెల్లించి జడ్చర్ల పట్టణ అభివృద్ధికి సహకరించాలని 23వ వార్డు కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్ ప్రజలను, వ్యాపారస్తులు, దుకాణదారులను కోరారు. జడ్చర్ల మున్సిపాలిటీ 23 వార్డులోని మటన్ మార్కెట్ లో ప్రాపర్టీ టాక్స్ గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్నది. విషయాన్ని కమిషనర్ లక్ష్మారెడ్డి కౌన్సిలర్ దృష్టికి తీసుకురాగా మటన్ మార్కెట్ దుకాణ దారులతో మాట్లాడి విడతల వారీగా టాక్స్ చెల్లించేందుకు కమిషనర్‌ను ఒప్పించారు. ఇందులో భాగంగా ఆదివారం ప్రాపర్టీ టాక్స్ రూ.60వేల చెల్లించారు. మటన్ మార్కెట్ దుకాణదారులు వారి సంఘం తరఫున కౌన్సిలర్ ఉమా శంకర్ గౌడ్ రూ. 60000 మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కృష్ణయ్య, మీనగ మణిదీప్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు : మండల విద్యాధికారి మురళీకృష్ణ**



వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంఈఓ తదితరులు

**చిన్న చింతకుంట, మార్చి 29 ప్రభాతవార్త :** మండలంలోని ఉంద్యాల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో 76 మంది విద్యార్థులను చేర్పించినందుకు విద్యార్థులు తల్లిదండ్రులకు ఎంఈఓ మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ కు గ్రామ సర్పంచ్ కోట్ల ఆంజనేయులు రెండు కంప్యూటర్స్, గ్రామానికి చెందిన శ్రీరామ్ రెడ్డి దంపతులు ఒక కంప్యూటర్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఒక కంప్యూటర్ ,ఉపసర్పంచ్ యోనా 5వేలు, మొయినొద్దీన్ 10 వేలు, శ్రీజ రెడ్డి 10వేలు, అల్లిపూర్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఫర్విన్ 3వేలు, డ్రైవర్ బాబు 2వేలు అందిస్తూ దాతలు ముందుకు వచ్చారు. కంప్యూటర్ ల్యాబ్ కు 5 కంప్యూటర్లు ఇవ్వడానికి ముందుకు వచ్చిన దాతలకు ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఉదయభాస్కర్, ఉపాధ్యాయ బృందం స్వాతి, శివాని, స్వర్ణలత, తిరుపతమ్మ, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు నేపాల్, పర్విన్, రాములు, కుమార్, వెంకట రాములు, సిద్ధార్థ, వినోద్, సిఆర్‌పిలు ప్రవీణ్, విజయసింహ తదితరులు ఉన్నారు.

## ఘనంగా టీడీపీ44వ ఆవిర్భావ దినోత్సవం



తెలుగుదేశం పార్టీ
ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న నాయకులు

**వడ్డేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :** వడ్డేపల్లి మునిసిపాలిటీ లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్‌గౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు పూర్ణ చందర్‌రావ్, కల్లు గీతకార్మిక సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు గౌడ్, చాణిక్య, సాయిశేఖర్, శ్రీరాములు, రాంబాబు, ము ఖర్జీ, పాండు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ జాతర నగర కమిటీ ఏర్పాటు



అంబేద్కర్ జాతర నగర కమిటి ఏర్పాటైన దృశ్యం

**నారాయణపేట, మార్చి 29 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఉట్కూరులో అంబేద్కర్ జాతర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగర కమిటీని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని జిల్లా జాతర కమిటీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి హాజమ్మ, కొండన్ గోపాల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొక్క శంకర్, కార్యదర్శి కొండన్ భరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన నగర జాతర కమిటీని ప్రకటించారు నగర జాతర అధ్యక్షుడిగా తల్వార్ నాగరాజ్, ఉపాధ్యక్షులుగా దుర్గం కాడి రాకేష్, ఉమా, ప్రధాన కార్యదర్శిగా నరేష్, సహ కార్యదర్శులుగా దేవర తరుణ్, శంకర్ మోహన్, కోశాధికారిగా లావరీ బలరాం ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా తిమ్మప్ప, అభిషేక్, వర్ష, శోభారాణి నియమితులయ్యారు. సలహాదారులుగా అంబేద్కర్ సంఘం నాయకులు నర్సింగప్ప, నారాయణ, ఆర్.హనుమంతు, తిమ్మప్ప, గోపాల్, అశోక్, శంకర్, లక్ష్మణ్, మల్లేష్, తిమ్మప్ప, గౌతమ్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**- 770 మందికి సేవలు**



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**నారాయణపేట, మార్చి 29ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో గీత మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఆదివారం గ్రామ పంచాయతి కార్యాలయంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 6 గంటల పాటు 770 మందికి వివిధ వైద్య సేవలు అందించారు. స్త్రీ రోగాలు, జనరల్ సర్జరీ, కిడ్నీ, మూత్ర సంబంధిత సమస్యలు, ఎముకల సమస్యలపై ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మణెమ్మ బాలయ్య, ఉప సర్పంచ్ బజరంగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు దైవ సమానులని కొనియాడారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. గీత, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ విశ్వనాథ్, ఇతర వైద్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ షుగర్, బీపీ వంటి వ్యాధులను నియంత్రణలో ఉంచుకోవాలని, వేసవి కాలంలో ఎక్కువగా నీరు తాగాలని, ఎండలో ఎక్కువసేపు తిరగరాదని సూచించారు. ప్రతిరోజు కనీసం గంటసేపు నడక వంటి వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలిపారు. మన ఆరోగ్యం మన జీవనశైలిపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రాజేందర్ గౌడ్, వైద్యులు నరేందర్ రాథోడ్, సునీల్, భరత్ కుమార్, వివేక్, సిబ్బంది రామకృష్ణ గౌడ్, చరణ్, కార్తీక్, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం



సర్పంచ్‌లను సన్మానించిన దృశ్యం

**నారాయణపేట, మార్చి 29 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలుపొందిన హిందూ ఫ్రెండ్స్ సభ్యులను అదే గ్రూప్‌కు చెందిన మిత్రులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని వివిధ పాఠశాలల్లో 1990,91 ఎస్ఎస్సీ బ్యాచ్‌లో చదువుకున్న మిత్రులు ఏర్పాటుచేసిన హిందూ ఫ్రెండ్స్ చారిటబుల్ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రూప్ సభ్యులుగా ఉండి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారిలో 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ రెడ్డి, 15వవార్డు కౌన్సిలర్ బండి రాజేశ్వరి, శివరాం రెడ్డి 17వ వార్డు కౌన్సిలర్ కల్పన రఘురామయ్య గౌడ్, 21వ వార్డు కౌన్సిలర్ కమాలపూర్ ప్రభాకర్‌లను సన్మానించారు. ఈకార్యక్రమం హిందూ ఫ్రెండ్స్ చారిటబుల్ అధ్యక్షుడు ధనంగేరి లక్ష్మీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పని చేసి పట్టణ అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు అమ్మపల్లి చెన్నారెడ్డి పవడి కృష్ణ, సుతారి రాంరెడ్డి, నందు పటేల్, పోలేపల్లి వినోద్ కుమార్, సుధాకర్, బండి శివరాం రెడ్డి, రాజేష్, వెంకటేష్, నాగార్జున రెడ్డి, డాక్టర్ తిరుపతి, సతీష్ గౌడ్, మల్లికార్జున, చింత రఘు, నాగమల్లేశ్, కొండ్లోల శ్రీనివాస్, మన్నే జయప్రకాశ్, సత్యనారాయణ ప్రకాష్ గౌడ్, నారాయణ గౌడ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంప్‌కు అనూహ్య స్పందన

**- 250మందికి స్పెషలిస్టులచే పరీక్షలు**



హెల్త్ క్యాంప్‌లో పరీక్షలు నిర్వహించుకునేందుకు బారులు తీరిన జనాలు

**భూత్పూర్, మార్చి 29, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని న్యూ ఎరా హైస్కూల్‌లో ఆదివారం పాలమూర్ సీడ్స్ సహకారంతో హైదరాబాద్ టీమ్ విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40వ కుంజర యాత్ర (ఉచిత జీర్ణవ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లినిక్)లో భాగంగా వైద్యశాస్త్రంలోని వివిధ రంగాలలో నిష్ణాతులైన వైద్యనిపుణులు నిర్వహించిన మెగా హెల్త్‌క్యాంప్‌కు మంచి స్పందన లభించింది. హెల్త్ క్యాంప్‌లో దాదాపు 250మంది రోగులు తమ ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని నిపుణులచే ఉచిత మందులు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని బేగంపేట కిమ్స్-సన్‌షైన్ హాస్పిటల్స్ వైద్యనిపుణుల్ని రప్పించిన పాలమూరు సీడ్స్ అధినేత వల్లపురెడ్డి సుదర్శన్‌రెడ్డిని పలువురు అభినందించారు. కిమ్స్‌షైన్స్ ఆసుపత్రి అధినేత డాక్టర్ విమలాకర్‌రెడ్డి నేతృత్వంలో గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌లో వైద్యనిపుణులు డాక్టర్ సైదులుతో పాటు ఇతర వైద్య నిపుణులు డాక్టర్ దినేష్‌రెడ్డి, గౌరాంగ్ శ్రాఫ్, రాజు ముషప్ తదితర వైద్యబృందం సభ్యులు రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. క్యాంప్ చీఫ్ డాక్టర్ విమలాకర్‌రెడ్డితో సూచనలతో డాక్టర్ సైదులు ఇతర వైద్యబృందం ఉచిత పరీక్షలు నిర్వహించి, తగిన మందులు పంపిణీ చేశారు. హెల్త్‌క్యాంప్‌లో అల్ట్రాసౌండ్ అబ్డామిన్, ఫైబ్రోస్కాన్, సీరమ్‌క్రియాటినిన్, హెచ్‌బీఎస్ఏజీ, యుజీఐ ఎండోస్కోపీ, 2డీ ఎకో, ఆర్బీఎస్, హెచ్‌సీఐ, ప్రాక్టోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, లిపిడ్ ప్రొఫైల్ వంటి సమస్యలకు పరీక్షలతో పాటు సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఇంటర్నల్ మెడిసిన్ వంటి సమస్యలపై ఫ్రీ కన్సల్‌టేషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలమూర్ సీడ్స్ అధినేత వల్లపురెడ్డి సుదర్శన్‌రెడ్డితో పాటు ఆరో వార్డు కౌన్సిలర్ కెంద్యాల శ్రీనివాసులు, బీజేపీ నాయకులు కూచుకూళ్ల రవీందర్‌రెడ్డి, పట్నం శ్రీశైలం, ఎంకంపల్లి మల్లేష్, లిక్కి హరినాథ్, తోక నరేందర్, సదానందం, గోనెల నాగరాజు, శేఖర్‌రెడ్డిలు, బీఆర్ఎస్ పార్టీ నుంచిసత్తూర్ అశోక్‌గౌడ్, మైనార్టీ రాష్ట్ర నాయకులు మొహ్మద్ సాధిక్, ఎండి యాసిన్, ఎండి ఆహ్మద్‌లతోపాటు కాంగ్రెస్ సేవా దళ్ నాయకుడు అబుబాకర్ సిద్ధిఖీ, మీడియా ప్రతినిధులు గొడుగు వెంకటయ్య, అర్వ విజయ్‌కుమార్, భూత్పూర్ వెంకటేశ్వర్లు, ముడావత్ శంకర్, చీకూరి నర్సింహులు, ర్యాసన్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



హెల్త్ క్యాంప్‌లో మీడియా ప్రతినిధులతో
పాలమూరు సీడ్స్ అధినేత, వైద్యబృందం

# టిసిసి జిల్లా అధ్యక్షుడిగా కుంబర్తి రవీందర్



టిసిసి జిల్లా అధ్యక్షుడిగా కుంబర్తి
రవీందర్‌ను సన్మానించి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, మార్చి 29, ప్రభాతవార్త :** గత 40 సంవత్సరాలుగా నిరంతరం, నిర్విరామంగా ప్రభుత్వ వైద్య, ఆరోగ్య కుటుంబ శాఖలో కమిటీ హెల్త్ ఆఫీసర్ గా సేవలందించి రిటైర్ అయిన కుంబర్తి రవీందర్ మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ టిసిసి జిల్లా అధ్యక్షునిగా ఎంపికయ్యారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ హైదరాబాద్ బషీర్ బాగ్ లోని తన నివాసంలో నియామక పత్రంతో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందించి అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని రాయపల్లి గ్రామంలో రవీందర్ జన్మించి, పెరిగి, విద్యాభ్యాసం చేసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో చేరి సేవలందించారు. గత పది సంవత్సరాలుగా సిటిజన్ కౌన్సిల్లో ఎన్నో పదవులు నిర్వహించి కోఆర్డినేటర్‌గా ఎన్నో కార్యక్రమాలు విజయవంతం చేశారు. గత 40సంవత్సరాలుగా మహబూబ్నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, హైదరాబాద్‌లో క్షయ, ఎయిడ్స్, మాదకద్రవ్యాల వ్యతిరేకం, పొగాకు, సిగరెట్, గుండె వ్యాధులు, కిడ్నీ, రక్తపోటు, చక్కర వ్యాధి, క్యాన్సర్, పోష్టికారంలో అనేక ర్యాలీలు, అవగాహన శిబిరాలు, సదస్సులు నిర్విరామంగా నిర్వహించి గ్రామీణ ప్రజలలో జాగృతి పరిచారు. వైద్య శాఖలో ఉన్నత అధికారులతో ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. టిసిసిలో శాంతి, మతసామరస్యం మహిళా, యువజన, విద్యార్థి సంక్షేమ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్గా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ డిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తి. సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి యువజన, మహిళ విద్యార్థి సంక్షేమ అభివృద్ధి కొరకు నిరుపేదలకు సేవలు అందించి ప్రజలను జాగృతి పరిచాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్యక్రమాలు నిజమైన నిరుపేదలకు అందేటట్లు చూడాలని అన్నారు. ఈ సందర్భంగా టిసిసి మహబూబ్‌నగర్ జిల్లాల్లో చేపట్టే కార్యక్రమాల్లో తమ వంతు కాంగ్రెస్ పార్టీ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా. మిరుదొడ్డి రాజ్ నారాయణ, ప్రముఖ సంఘ సేవకులు బ్రహ్మకుమారి సమాజ సమన్వయకర్త శివకుమార్, టిసిసి కోఆర్డినేటర్లు జి. వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య తదితరులు రవీందర్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## వనపర్తి జిల్లా సెక్రెటరీగా ఎన్నికైన వారిని సన్మానించిన రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల నాయకులు



జిల్లా నూతన కమిటిని సన్మానిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, మార్చి 29 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి ఇటీవల జిల్లా నూతన కమిటీలను నియమించడం జరిగింది. ఈ కమిటీలో భాగంగా వనపర్తి జిల్లా సెక్రెటరీగా నియమితులైన శ్రీహరి రాజును, రాములుయాదవ్‌ను, జిల్లా సెక్రెటరీగా శ్రీరంగాపూర్ మండల ఇన్చార్జిగా ఎన్నికైన తోమలపల్లె మన్యంను, టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్‌గా నియమితులైన ఎస్.పురుషోత్తం యాదవ్ ని వనపర్తి జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ వారిని ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది. రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా సెక్రెటరీగా శ్రీరంగాపూర్ మండల ఇన్చార్జిగా మన్యం నియమితులు కావడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ పార్టీలో చాలా అనుభవం ఉన్న వ్యక్తి అని అందరిని కలుపుకుని పోయే స్వభావం కలిగినవారని, అదేవిధంగా రాములు యాదవ్ గతంలో ప్రతిపక్షంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉండి పార్టీని ముందుండి నడిపించారని పేర్కొన్నారు. జిల్లా సెక్రెటరీగా ఎన్నికైన శ్రీహరి రాజుకి, టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ పురుషోత్తం యాదవ్ కు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మరెన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వీరి ఆధ్వర్యంలో రాబోయే స్థానిక ఎలక్షన్లో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు వెళ్తూ విజయదుందుభి మోగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి , పలు గ్రామాల గ్రామ సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ గోవుల మృతి విషాదకరం...

### ఆలయ ఈవోపై వెంటనే చర్యలు తీసుకోవాలి



మృతి చెందిన గోవు

**దేవరకద్ర, మార్చి 29 ప్రభాతవార్త:** ఆలయ గోవుల మృతి విషాదకరం. దీనికి బాధ్యులైన అధికారులపై ముఖ్యంగా ఈవో పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో వెలిసిన శ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రం తో పాటు కర్ణాటక ఇతర ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. గోమాతాలను భక్తులు స్వామి వారికి సమర్పించి, మొక్కులు తీర్చుకుంటారు. భక్తులు సమర్పించిన గోమాతలను ఆలయ అధికారులు గోశాలలో ఉంచి గోవులకు అన్ని వసతులను కల్పించాలి. కానీ ఆలయ అధికారులు గోశాలలో గోమాతలకు పశుగ్రాసం, తాగునీరు, వంటి వసతులు కల్పించకపోవడంతో సుమారు 10 గోమాతలు మూడు రోజుల కిందట మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గోమాతలు మృతి చెందిన విషయం ఆలస్యంగా బయటికి వచ్చింది. భక్తులు తీర్చుకునేందుకు సమర్పించిన గోమాతలు మృతి చెందడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్వామివారి గోమాతలను కాపాడవలసిన అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఆందోళన వెలువెత్తుతున్నాయి. గోమాతల ప్రాణాలు పోవడానికి కారణమైన అధికారులపై ముఖ్యంగా ఈవో పై చర్యలు తీసుకొని వారిని విధుల నుంచి తొలగించాలని కోరుతున్నారు. కొన్ని గోమాతలను అమ్ముకున్నాడని గ్రామస్తులు శ్రీరామనవమి రోజు గొడవకు దిగారు. ఈవో వివరణ కొరకు ప్రయత్నించగా ఆయన ఫోన్ కు స్పందించలేదు. అందుబాటులో లేకపోవడంతో అధికారిక వివరణ లభించలేదు.



శ్రీరామనవమి రోజు గ్రామస్తులు ఈవో తో మాట్లాడుతున్న దృశ్యం

## ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**గండీడ్ మార్చి29, ప్రభాతవార్త;** గండీడ్ మండల పరిధిలోని జంగం రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మోర నర్సప్ప అనారోగ్యంతో అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి అంత్యక్రియల కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రూ.9వేలు ఆర్థికసహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోస్గి మొగులయ్య, వెంకటేష్, శ్రీనివాసులు, సంటెం శేఖర్, మోర బాలు, హన్మంతు, పాలమూరు ఆంజనేయులు, కొండయ్య, శ్రీను, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమం



ఎగ్జామ్ రాస్తున్న మహిళలను పరిశీలిస్తున్న సర్పంచ్

**మల్దకల్ మార్చి 29, ప్రభాతవార్త;** మల్దకల్ మండలం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతా ప్రతి మహిళా వయస్సుతో సంబంధం లేకుండా చదువు నేర్చుకోవాలి. ప్రతి మహిళా ప్రతి రంగంలో ముందుండాలి. డిఆర్‌డిఓ (డిఆర్‌డిఏ)ఎస్‌ఈఆర్‌పి మెప్మా జిల్లా విద్యాశాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో గ్రామాల యందు పరీక్ష నిర్వహించబడింది. అభ్యాసకులను పెద్ద సంఖ్యలో పరీక్షకు హాజరై విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీవో, సీసీ, వివోఏ ఉపసర్పంచ్, గ్రామ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

**చిన్నచింతకుంట, మార్చి29 ప్రభాతవార్త :** మండలంలోని బండర్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పురోగతిని ఆదివారం ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. నూతనంగా మంజూరైన సిసి రోడ్డు గ్రావెలింగ్ పనులను పరిశీలించారు. గ్రామంలో ప్రతి అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తామని ఆయన తెలిపారు. ఎంపీడీవో వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉన్నారు.

## నేడు పిల్లల భద్రతపై అవగాహన: ఎస్ఐ

**చిన్న చింతకుంట, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐ దవ అంశమైన పిల్లల భద్రత, మాదక ద్రవ్యాల నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నాలుగు గ్రామాలలో సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు లాల్ కోటలోని రైతు వేదికలో, 11 గంటలకు పర్దిపూర్ లోని ప్రభుత్వ పాఠశాల దగ్గర ,12 గంటలకు వడ్డేమాన్‌లోని జెడ్పి ఉన్నత పాఠశాలలో, మధ్యాహ్న ఒంటిగంటకు చిన్నచింతకుంటలోని రైతు వేదిక లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి డ్రగ్స్ నిర్మూలన అధికారి డిఎస్పి ఉపేందర్, తహసిల్దార్ ఎల్లన్న, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, ఎక్సైజ్ అధికారులు, డాక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజలు, యువకులు హాజరుకావాలని ఆయన కోరారు.

## ఉపాధ్యాయులకు శ్రీకర్ ఫౌండేషన్ ఉగాది పురస్కారాలు

**- భూత్పూర్ మండలంలో పనిచేసే రవిచంచల, వెంకటనారాయణలకు పురస్కారాలు**



పురస్కారం అందుకుంటున్న సిద్ధయ్యపల్లి హెచ్‌ఎం రవి చంచల

**భూత్పూర్, మార్చి 29, ప్రభాతవార్త :** విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్న ప్రధానోపాధ్యాయులకు ప్రతీ ఏటా శ్రీకర్ ఫౌండేషన్ అందిస్తున్న ఉగాది పురస్కారాలను భూత్పూర్ మండలంలో సిద్ధయ్యపల్లి, కప్పెటలలో పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందుకున్నారు. సిద్ధయ్యపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న పాలమూరు కవన వేదిక అధ్యక్షుడు రవిచంచల, కప్పెట ప్రభుత్వ పీఎస్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కడప వెంకటనారాయణలు ఉగాది పురస్కారాలను అందుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ సంఘం వ్యవస్థాపకులు చీకోటి ప్రవీణ్‌కుమార్, శ్రీకరి ఫౌండేషన్ నిర్వహకులు మెట్టుకాటి శ్యాంసుందర్, ,ప్రణీత, రాష్ట్ర బీసీ మహాసభ అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్, టీటీడీ ధర్మప్రచారక్ జిల్లా కోఆర్డినేటర్ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**నారాయణపేట, మార్చి 29 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా బిజ్వార్ గ్రామంలోని బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పాలమూరు ఎంపీ డికె అరుణ నిధులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు నేదుగం రాఘవేంద్ర, దోరోళ్ల జయమ్మ, చెన్నారెడ్డి, గుడిసె రాజు, వెంకటేష్ గౌడ్, ఎల్లప్ప తదితరులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు కీలకమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందని మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. గ్రామ జనాభా ఆధారంగా కేంద్ర నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు అందుతున్నాయని, గతంలో మంజూరైన నిధులు పూర్తిగా గ్రామాలకు చేరేవి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలకు సరిపడ నిధులు అందక అభివృద్ధి మందగించిందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా సర్పంచులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జి. రాజప్ప, కృష్ణయ్య, ఆంజనేయులు గౌడ్, పత్తి ఆంజనేయులు, నగేష్ గౌడ్, హెచ్. నర్సింహా, మహేష్ గౌడ్, అశోక్ గౌడ్, నర్సింహా రెడ్డి, వెంకటప్ప, అశోక్, కుర్మప్ప, రామలింగయ్య, తులసిదాస్, ఉప్పు ఆంజనేయులు, తిరుపతి, శివ, రాజు, జగదీశ్, నారాయణ గౌడ్, రామలింగం గౌడ్, వడెప్ప, ఉప్పు రమేష్, చిన్న నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### పాత జ్ఞాపకాలను పంచుకున్న చిన్ననాటి స్నేహితులు

**నవాబుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** శంషాబాద్ రిసార్ట్ లో 2006,07 సంవత్సరం బ్యాచ్ నవాబుపేట మండల పరిధిలోని చౌడూరు గ్రామ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు కాకరజాల గ్రామానికి చెందిన ఎండి ఉమర్ అతని స్నేహితుల సహకారంతోపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ నాయకుడు ఉమర్ మాట్లాడుతూ పదో తరగతి పాసైన తర్వాత, ఏదో ఒక సందర్భంలో కలిసిన వాళ్ళు కొంత మంది ఉంటే మరి కొంతమంది విద్య ఉపాధి, వివాహం, ఇతర కారణాలతో ఎక్కడెక్కడికో వెళ్ళి స్థిర పడటం జరిగిందని అయితే ఇన్నేళ్ళు అయినా పాతికేళ్ల క్రితం, పాఠశాలలో గడిపిన ఆనందకరమైన క్షణాలు మిగిలిన మధురానుభూతులు, ఆత్మీయ పలకరింపులు ఉపాధ్యాయుల వాత్సల్యం, మరుపురానివి అజారామరణమైనవి అని తమ గురువులను స్నేహితులను క్లాస్మేట్స్ ను పాత జ్ఞాపకాలను నెమరువేస్తూ, ఈ పాతికేళ్లలో, జీవన పోరాటంలో విద్య, ఉద్యోగం పెళ్లి పిల్లలు, బాధ్యతల్లో మునిగి తేలిన మనం, మన ఉరుకుల పరుగుల జీవితాల్లో ఒకరోజుని మరలా మన మిత్రులతో, ఉపాధ్యాయులతో గడిపి పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే అపూర్వ అవకాశం ఈ ఆత్మీయ కలయిక అని ఎం.డి ఉమర్ ఈ సందర్భంగా అన్నారు. కుటుంబాలతో సహా పాల్గొని ఈ రోజుని మన జీవితాలలో మరో మధుర జ్ఞాపకంగా మలచుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో తమకు విద్యాబుద్ధులతో పాటు జీవిత పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులు జయప్రకాశ్ అశోక్, ఆంజనేలు మరియు విద్యార్థులు ఉమర్ నబి, రఘు, రమేష్, జావీద్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

## ఉల్లాస్ కార్యక్రమంలో వయోజన మహిళల పరీక్షలు విజయవంతం

**మద్దూరు, మార్చి 29 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు, కొత్తపల్లి మండలాల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉల్లాస్ కార్యక్రమం భాగంగా వయోజన మహిళలకు నిర్వహించిన పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. గ్రామీణ ప్రాంత మహిళల విద్యా అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఈ పరీక్షలను నిర్వహించారు. దోరేపల్లి గ్రామంలో నిర్వహించిన పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగాయి. వయోజనుల కోసం జాతీయ స్థాయి విద్యా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈపరీక్షలలో మహిళలుఉత్సాహంగా పాల్గొన్నారు. పరీక్షలనిర్వాహణలో నిర్వాహకులు ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారు. ఈకార్యక్రమంలో నారాయణపేటజిల్లా ఉల్లాస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు నరసింహచారి, రఘునంద, ఏపీఎం కృష్ణవేణి, సీసీలు సందప్ప, మాణిక్యప్ప, సంజప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ సంఘాల వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు రాస్తున్న మహిళలు

## సత్యసాయి సేవలు వినియోగించుకోవాలి

**దామరగిద్ద, మార్చి 29 ప్రభాతవార్త :** సత్యసాయిబాబా సేవలను మరింత విస్తరించి ప్రజలకు చేరవేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె. రాజ్ కుమార్ రెడ్డి, నారాయణపేట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ చిట్టెం మాధవ రెడ్డి అన్నారు. ఆదివారం దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్‌పల్లి శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో పూజారి శరణమయ్య స్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు ప్రసంగించారు. గతంలో సత్యసాయి నీటి పథకం ద్వారా నారాయణపేట జిల్లాకు తాగునీరు అందించిన ఘనత సత్యసాయిబాబాదేనని వారు పేర్కొన్నారు. సాయి భక్తులు అందరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. సామాజిక సేవల ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో విశేషంగా పనిచేస్తున్న నాయకులు, పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. అనంతరం 30 మంది నిరుపేదలకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఘోత్తమాచారి, శివకుమార్ స్వామి, మల్లికార్జున్, ఆనంద్ చారి, మోహన్ కుమార్, శివరాజ్, మహిళా సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

## సీనియర్ ఉపాధ్యాయుడు రణదీప్‌కు ఘన వీడ్కోలు

### పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నారెడ్డి

**పెద్దమందడి, మార్చి 29 ప్రభాతవార్త :** పెద్దమందడి మండలం మద్దిగట్ల మోజెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు డి. రణదీప్ (ఎస్ఏ గణితం) ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందనున్న సందర్భంగా ఆదివారం వనపర్తిలోని ఆర్జీ గార్డెన్‌లో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు రణదీప్ దంపతులు సభా వేదికకు చేరుకోగా, విద్యార్థులుపూలతో సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారు. కార్యక్రమానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్. వరప్రసాద్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జిల్లెల చిన్నారెడ్డి హాజరై, రణదీప్ ను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించిన రణదీప్ వంటి ఉపాధ్యాయులు విద్యాశాఖకు అమూల్యమని, ప్రభుత్వం త్వరలో కొత్త నియామకాల ద్వారా ఖాళీలను భర్తీ చేస్తుందని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం. మాధవి రమేష్ మాట్లాడుతూ రణదీప్ పదవీకాలం ఆదర్శప్రాయంగా నిలిచిందని కొనియాడారు. మండల విద్యాధికారులు ఎస్. మంజులత, జయశంకర్ మాట్లాడుతూ ఆయన 30 ఏళ్ల సేవలో అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఏజీ కార్యాలయం నుంచి పెన్షన్, గ్రాట్యుటీ మంజూరు పత్రాలు, అలాగే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తరఫున ఉద్యోగ విరమణ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమం ముగింపులో ప్రధానోపాధ్యాయులు ఎస్. వరప్రసాద్ రావు హాజరైన అతిథులు, ఉపాధ్యాయులు, బంధువులు, స్నేహితులందరికీ పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



వీడ్కోలు కార్యక్రమంలో డా. జిల్లెల్ల చిన్నారెడ్డి

# క్రీడలతో స్నేహభావం..

**మానసిక ఉల్లాసం, ఉత్సాహం**

**మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆవంచ**

**గ్రామంలో కీ.శే. చర్లకోల శ్వేత స్మారకార్థం**

**జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం**

**పాల్గొంటున్న 35 జట్లు**



కీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**తిమ్మాజిపేట్, మార్చి 29, ప్రభాతవార్త :** క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని, మానసిక ఉల్లాసం ఉత్సాహం పెరుగుతుందని మాజీ మంత్రి బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా. లక్ష్మారెడ్డి అన్నారు. తిమ్మజిపేట మండలం ఆవంచ గ్రామంలో మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి సతీమణి కీ.శే. శ్రీమతి చర్లకొల శ్వేత స్మారకార్థం నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ను మాజీ మంత్రి ప్రారంభించారు. ఈ టోర్నీలో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల నుండి మొత్తం 35 టీంలు పాల్గొంటున్నాయి. ఆదివారం జరిగిన పోటీలో బిజినేపల్లి, షాద్ నగర్ టీమ్ ల క్రీడాకారులను మాజీ మంత్రి పరిచయం చేసుకున్నారు. కొద్దిసేపు వాలీబాల్ ఆడి ప్లేయర్స్ ను ఉత్సాహపరిచారు. టోర్నీలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాకారులతో ఆవంచ గ్రామం అంతా సందడిగా మారింది.



క్రీడాకారులతో మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి

# కేంద్ర నిధులతోనే పల్లెల అభివృద్ధి సాధ్యం

**నారాయణపేట, మార్చి 29 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని ఈశ్వర్ మందిర్ వీధిలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే పల్లెల ప్రగతి సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ గ్రామాల అభివృద్ధికి విస్తృతంగా నిధులు మంజూరు చేస్తున్నారని పేట బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కర్, సర్పంచ్ ఎం. రేణుక భరత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామాల అభివృద్ధి ముఖ్యమని మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ సూచించారని పేర్కొన్నారు. గ్రామ జనాభా ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు అందజేస్తోందని తెలిపారు. ఎంపీ డీకే అరుణ నిధులతో ఊట్కూర్ మండలంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, హైమాక్స్ లైట్లు వంటి అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా నిధులు కేటాయిస్తోందని, బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ అభ్యర్థులను గెలిపించడం కేంద్ర ప్రభుత్వ పనితీరుపై నమ్మకాన్ని సూచిస్తుందని అన్నారు. వచ్చే ఐదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి బీజేపీ నాయకుడు, కార్యకర్త కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. 16 వార్డుల అభివృద్ధికి ఎంపీ నిధులను తీసుకువచ్చి వివిధ పనులు చేపడతామని పేర్కొన్నారు. మహిళగా తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపిస్తామని, పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

# టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**దామరగిద్ద, మార్చి 29 ప్రభాతవార్త :** దామరగిద్ధ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాటాడుతూ 1982 మార్చి 29న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి రావడం ఆయన నాయకత్వ ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో పార్టీని స్థాపించి పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మండల వ్యవస్థ ఏర్పాటు వంటి కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు దగ్గరైన పాలన అందించారని తెలిపారు. అదేవిధంగా రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు రైతులకు తక్కువ ధరలో విద్యుత్ వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రతి పేదవానికి కూడు, గూడు, గుడ్డ లభించినప్పుడే నిజమైన స్వాతంత్రం వస్తుందని ఆయన చెప్పిన మాటలు ఈరోజు కూడా స్ఫూర్తినిస్తున్నాయని అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహాయుగ పురుషుడు ఎన్టీఆర్ అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆయన చూపిన మార్గంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొన్ని రాజకీయ పార్టీలు టిడిపిని బలహీనపర్చే ప్రయత్నాలు చేసినప్పటికీ, రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ పూర్వవైభవాన్ని తిరిగి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాములు యాదవ్ (మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ ఉపాధ్యక్షుడు), మండల పార్టీ అధ్యక్షుడు మొగులప్ప, లింగరెడ్డిపల్లి సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, వీరన్న గౌడ్, బుగ్గప్ప, కనకప్ప, మైబుసాబ్, హనుమంతు, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న నాయకులు

# ఉత్సాహంగా హ్యాపీ సండే

**మహబూబ్‌నగర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు**

**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ**





చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

**మహబూబ్‌నగర్, మార్చి 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా, మహబూబ్‌నగర్ పట్టణంలో ఆదివారం ఉదయం నిర్వహించిన హ్యాపీ సండే" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఉదయం 06.00 గంటల నుంచి 09.00 గంటల వరకు మహబూబ్‌నగర్ స్టేడియం కమాన్ నుండి కొత్త బస్టాండ్ ప్రధాన రహదారి కూడలి వరకు మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినవి. కార్యక్రమాలలో డాన్స్ ప్రదర్శనలు, మ్యాజిక్ షో, కరాటే ప్రదర్శనలు, యోగాసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన స్టాళ్లలో వారు తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలు, ఇతర ఉత్పత్తులను ప్రదర్శించగా, ప్రజలు ఆసక్తిగా వీటిని వీక్షించి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్, రామానుజుల రెడ్డి, కార్పొరేటర్లు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.



హాజరైన చిన్నారులు

## కళ్యాణ మహోత్సవానికి. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ఆహ్వానం

### ఆహ్వానం పలికిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు





ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న దృశ్యం

**రాజాపూర్, మార్చి 29 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామంలో సోమవారం నిర్వహించనున్న శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డిని తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంవద్ద ఆదివారం గ్రామసర్పంచ్ పానుగంటి యాదగిరి, గ్రామ ఉపసర్పంచ్ భార్గవి శేఖర్‌రెడ్డి, వార్డుసభ్యులు రమ్య శివ కుమార్ రెడ్డి, వార్డుసభ్యులు తిరుపతి రెడ్డి, గ్రామానికి చెందిన చిల్వేరి రమేష్ తదితరులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి స్వామివారి కల్యాణ కరపత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వామి వారి కళ్యాణానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం పరిశుభ్రతపై అవగాహన





శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**నారాయణపేట, మార్చి 29 ప్రభాతవార్త :** చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ఆదివారం జాజాపూర్ గ్రామంలో వీధుల శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాల ప్రత్యేక శిబిరం 5వ రోజు సందర్భంగా వాలంటీర్లు గ్రామంలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పరిశుభ్రత పచ్చదనం ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి చెత్తను రోడ్లపై వేయకుండా, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో వేయాలని వాలంటీర్లు ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి జి. శ్రీనివాస్, అధ్యాపకులు అశోక్, అనిల్, రాము, వినోద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 4,268 కేసుల పరిష్కారం

**నారాయణపేట, మార్చి 29 ప్రభాతవార్త :** నారాయణపేట మార్చి 29ప్రభాత వార్త జిల్లా వ్యాప్తంగా మార్చి 28న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 4,268 కేసులు పరిష్కరించబడ్డాయని జిల్లా ఎస్పీ డా. వినీత్ తెలిపారు. పోలీస్ శాఖ, న్యాయ విభాగం, ఇతర శాఖల సమన్వయంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా చిన్న కేసులు త్వరితగతిన పరిష్కారం కావడం వల్ల ప్రజలకు సమయం ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కేసుల వివరాలు ఇలా ఉన్నాయి ఎన్‌వి యాక్ట్ కేసులు 455 (రూ. 3,30,500), ఈపెట్టి కేసులు 3,532 (రూ. 32,170), ఐపీసీ కేసులు 284 పరిష్కరించబడ్డాయి.

## పిల్లల భద్రత.. డ్రగ్స్‌కు అడ్డుకట్ట అంశంపై నేడు అవగాహన

### రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్

**రాజాపూర్, మార్చి 29 ప్రభాతవార్త :** రాజాపూర్ మండలంలో.. 99 రోజుల..ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా. సోమవారం హైదరాబాదు ఈగల్ టీం వారు గౌరవ డిఎస్పీ, టి. శివన్ నాయుడు ఆధ్వర్యంలో.. పిల్లల భద్రత డ్రగ్స్‌కు అడ్డుకట్ట అంశంపై అవగాహన సదస్సు నిర్వ హిస్తున్నామని రాజాపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ అంశంపై నాలుగు గ్రామాలలో అవగాహన సదస్సు ఉంటుంద న్నారు. అవగాహన సదస్సు సమయాలు..1. ఉదయం 8 గంట ల నుండి 9 గంటల వరకు తిరుమలాపూర్ 2. 9:15 నిమిషా ల నుండి 10:30 వరకు రంగారెడ్డి గూడ3...10:45 నుండి 12 గంటల 15 నిమిషాల వరకు ఈద్గాన్ పల్లి 4.1230 నుండి రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహహించనున్నామ ని ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని.. ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరు కావాలన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**మిడ్జిల్, మార్చి 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పసుపుల గ్రామంలో ఇటీవల మరణించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని ఒరిగే మదన్ కుటుంబాన్ని ఆదివారం నాడు మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి మేముఅండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి వెంబడి మాజీ ఎంపీపీ సుదర్శన్, బరిగల మండ ల పార్టీ అధ్యక్షుడు పాండు యాదవ్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, మాజీ సర్పంచులు మధుసూదన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, నరసింహా, ఉపసర్పంచి రాఘవేందర్ పాల్గొన్నారు.

## ఛత్రపతి ధైర్యం, దేశభక్తి గొప్ప ఆదర్శం

**మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్‌నగర్, మార్చి 29, ప్రభాతవార్త :** "ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యం, దేశభక్తి, స్వాభిమానానికి గొప్ప ఆదర్శం. యువత మత్తు పదార్థాలు, గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి బానిస కాకుండా, శరీరకంగా దృఢంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం బోయపల్లిలో వాయుపుత్ర యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈసందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులను భక్తిభావంతో పూజించే విధంగా ఆదర్శవంతమైన జీవితం గడపాలి" అని అన్నారు. శివాజీ మహారాజ్ చిన్న వయసులోనే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి స్వరాజ్యం స్థాపించినట్లు, యువత కూడా సోమరితనం, విదేశీ సంస్కృతి బానిసత్వం వదిలి తమ సంస్కృతి, భాష, దేశం కోసం నిలబడాలని ఆయన సూచించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

## ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి భూమి పూజ

**పాల్గొన్న డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, మార్చి 29, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌లోని వీరన్నపేట్ ఓల్డ్ రైల్వే గేట్ సమీపంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి భూమి పూజ చేపట్టారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ఆదివారం పూజ కార్యక్రమాన్ని నిర్వహించి సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్ రఘు, మైత్రి యాదయ్య, శ్రవణ్ కుమార్, శివ కుమార్, సురేష్ చారి, అంజి, రాజేష్, సత్తిష్ కుమార్, శేఖర్ రెడ్డి, బాలు రాజ్, నర్సింహా, సుజిత్, నరేష్, చిన్న, రాకేశ్, శ్రీనివాస్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్

## విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు

**వెల్దండ, మార్చి 29 ప్రభాతవార్త:** ఇందిరా క్రాంతి పథకం ద్వారా వయోజనులకు ఉల్లాస్ నవభారత సాక్షారత మూల్యాంకన పరీక్షలను మండలంలోని ఆయా గ్రామాలలో పాఠశాలలో నిర్వహించారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న నవభారత సాక్షారత మూల్యాంకన పరీక్ష కేంద్రాన్ని ఆదివారం అడిషనల్ కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత లేని వయోజనులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణిత జ్ఞానం అందించేందుకు ప్రత్యేక శిక్షణలు మహిళా సంఘాల ద్వారా అందిస్తున్నామని, మహిళలు చురుకుగా పాల్గొని వయోజన విద్యను పొందాలన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ డిపిఎం శ్రీనివాస్, ఏపిఎం సంతోష్, గ్రామ సర్పంచ్ కేశమల్ల అనుష కృష్ణ, ఉప సర్పంచ్ గ్రామ మహిళలు, వీవోఏలు ఉన్నారు.



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

## జక్లేర్ ఉప మండల హిందూ సమ్మేళన కమిటీ ఎన్నిక

**మక్తల్ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త :** జక్లేర్‌లో ఏప్రిల్ 5న జరిగే హిందూ సమ్మేళనం కొరకై ఈరోజు హిందూ సమ్మేళన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షులుగా దాసరి భరత్, ఉపాధ్యక్షులుగా కావలి రుకేష్, వాకిటి అనిల్, నర్సింలు, దాసరి మహేష్ గుడిగండ్ల, జవలాప్పుర హనుమప్ప, ప్రధాన కార్యదర్శి కార్యదర్శిగా వీరేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా రాఘవేందర్ గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి వీరేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసి సమైక్యపరిచి భారతదేశంను విశ్వగురు స్థానంలో నిలిపే ప్రయత్నంలో భాగంగా ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి అంబత్రేయ క్షేత్రం ఆదిత్య పరాశ్రీ స్వామిజీ, నేరేడుగం మఠం శ్రీశ్రీశ్రీ పంచమ సిద్దిలింగేశ్వర స్వామిజీలు కూడా హాజరవుతున్నారని తెలియజేశారు. హిందూ బంధువులందరూ కూడా కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## తిరుమల గుట్టపై బోరు వేయించిన మన్నె శ్రీనివాస్‌రెడ్డి

**నవాబుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** భక్తుల నీటి సౌకర్యార్థం మండల కేంద్రంలోని తిరుమల దేవునిగుట్ట దేవాలయ ప్రాంగణంలో భక్తులకు నీటి సౌకర్యార్థం కొరకు ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డిని అడిగిన వెంటనే మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి బోర్ వేయించడం జరిగింది. పుష్కలంగా నీళ్లు పడటంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాడెమోని నర్సింహులు, మెండే అంజయ్య, మ్యాదరి రవీందర్, దేవాలయ కమిటీ సభ్యులు చాలువది స్వామి, గొర్ల రవి, ఆలూరి అంజి, ఎర్కలి వెంకటయ్య, సత్యం, బద్రి, వడ్డెర సంఘము నాయకులు, ప్రజా ప్రతినిధులు రైతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

**డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త :** రజకులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం అని మహబూబ్‌నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి భరోసానిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని రజక సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రజక కమ్యూనిటీ హాల్ భవనం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తాం అన్నారు. రజకుల అన్ని సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దాం అని, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది అని భరోసానిచ్చారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్ తిరుమల వెంకటేష్, జాతీయ అధ్యక్షుడు నడిపింటి శ్రీనివాస్ రాజక సంఘం అధ్యక్షుడు దుర్గేష్, బాలరాజు, సాయిలు, పాండు, వెంకటయ్య, గంగయ్య, మహేష్, కిషోర్, యువజన సంఘం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సురేందర్ రెడ్డి

## గ్రంథాలయ మూసివేతకు యత్నం

**అడ్డుకున్న సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామస్తులు**

**నవాబుపేట, మార్చి 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గ్రంథాలయం మూసివేతకు జిల్లా గ్రంథాలయానికి సంబంధించిన అధికారులు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండానే గ్రంథాలయం మూసి వేసేందుకు ప్రయత్నించారు. అధికారులు అధికారిక ఉత్తర్వులు లేకుండా గ్రంథాలయం మూసివేతకు సిద్ధమైన సందర్భంగా అక్కడ పనిచేసే రమేష్ గత తొమ్మిది నెలలుగా ఎలాంటి జీతభత్యం రాకున్నా విధులు నిర్వహిస్తున్నానని, అయినా కూడా ఇక్కడ గ్రంథాలయంలో ఎవరూ లేరనే ఉద్దేశంతో పై అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చేందుకు సంబంధించిన అధికారులు వ్యవహరిస్తున్నారని వారి తీరును పసిగట్టి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలకు రమేష్ సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని గ్రంథాలయం మూసివేతకు తాము ఒప్పుకోమని ఎలాంటి ఉత్తర్వులు ఉన్నా తమకు చూపించాలని కరాఖండిగా చెప్పడంతో గ్రంథాలయ అధికారులు వారికి ఏమీ సమాధానం చెప్పలేక తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గీతారాణి, ఉపసర్పంచ్ హజాహర్ అలి, గ్రామ పెద్దలు గ్రంథాలయ అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు.



# బీసీ ద్రోహి నువ్వే..

**తొమ్మిదేళ్లలో బీసీలను పట్టించుకోలే..**

**కాంగ్రెస్ నాకు టికెట్ ఇచ్చి మేయర్ ను చేసింది**

**ఇంకోసారి నా విషయంలో మాట్లాడితే బాగుండదు**

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై**

**మేయర్ గుమల్ మమత ఫైర్**

**మహబూబ్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** పదేళ్లు బిఆర్ఎస్‌లో పార్టీకి అనేక సేవలు అందించమని, తన భర్తకు కనీసం కౌన్సిలర్ టికెట్ కూడా ఇవ్వలేదని బీసీ ద్రోహి నువ్వేఖి అంటూ మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పై మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం మహబూబ్‌నగర్ కార్పొరేషన్ సర్వసభ్య బడ్జెట్ సమావేశంలో బిఆర్ఎస్ కార్పోరేటర్లు బాయికాట్ చేయడంపై మమత స్పందించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కావాలనే కార్పొరేటర్లను వాకౌట్ చేయించారని మండిపడ్డారు. బీసీ మహిళా అని తనను పట్టించుకోవడం లేదు అని తనకు సరైన మర్యాదలు ఇవ్వడం లేదు అని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నమ్మించి గొంతు కోసే రకం అని ఫైర్ అయ్యారు. మీ పని మీరు చేసుకోండి మా పని మేము చేసుకుంటాం అంటూ హితవు పలికారు. ప్రోటోకాల్ వద్దు అని తానే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి, పోలీస్ అధికారులకు చెప్పానని మమత వెల్లడించారు. తాము సమాజసేవే లక్ష్యంగా పనిచేస్తున్నామని అందరూ కార్పొరేటర్లతో సమానంగా తాను పనిచేస్తానని, తనకు గొప్పలు చెప్పడం రావు అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ఒక అన్నలా అన్ని విధాలుగా రాజకీయంగా సపోర్ట్ చేస్తూ ముందుకు నడిపిస్తున్నారని, మహబూబ్‌నగర్ అభివృద్ధిని తమ ప్రధాన లక్ష్యమని ఎలాంటి రాజకీయాలు చేయబోమని స్పష్టం చేశారు. మేయర్ భర్త గుమాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ బడ్జెట్ సమావేశంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు బాయ్ కట్ చేయడం మంచి పద్ధతి కాదు అని, కుర్చీ కోసం ఇలా చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తన భార్య బీసీ మహిళ కు ఎలా అన్యాయం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బిసి బిడ్డకు మేయర్ పదవి ఇవ్వడం గొప్ప పరిణామం అని, సీఎం రేవంత్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారం వల్లే సాధ్యమైంది అన్నారు. బిఆర్ఎస్ కార్పొరేటర్లకు ఇష్టం లేకున్నా శ్రీనివాస్ గౌడ్ కావాలనే బాయ్ కాట్ చేయించాడని ఆరోపించారు. బిసి బిడ్డను అయినా తనను అన్ని రకాల సేవలు చేయించుకొని శ్రీనివాస్ గౌడ్ పట్టించుకోలేదని, అందరిని కలుపుకొని పోయే వ్యక్తిత్వం యెన్నం శ్రీనివాస్ రెడ్డిది అని ఆయనకు మీకు చాలా తేడా ఉందన్నారు. అభివృద్ధికి అడ్డంకిగా మారొద్దని, అభివృద్ధిలో కలిసి రావాలని కోరారు.

# శిల్పారామాన్ని సందర్శించిన పియు బృందం

**మహబూబ్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయ ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులు, అధ్యాపక బృందం ఫీల్డ్ విజిట్‌లో భాగంగా మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోనున్న మినీ శిల్పారామాన్ని సందర్శించారు. నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రామీణ పట్టణ స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాన్ని పరిశీలించారు. రకరకాల పద్ధతులతో స్వంతంగా తయారు చేసుకొచ్చిన వాటిలో కొన్ని మగ్గం కు సంబంధించినవి, పచ్చళ్ళు, బ్యాగ్స్, సబ్బులు, షాంపులు, తినుబండారాలు, బట్టలు, వంటకాలు, మందులు, ఫేస్ వాష్‌లు, డిష్ వాష్‌లు, మహిళలకు సంబంధించినటువంటి పోక్సో యాక్ట్ గురించి, చైల్డ్ లేబర్ గురించి, జెండర్ ఈక్వాలిటీ గురించి భరోసా నిర్వాహకులు వివరించారు. వివిధ అంశాలను ఈ విజిట్‌లో క్షుణ్ణంగా పరిశీలించి నేర్చుకున్న మాస్టర్ అఫ్ సోషల్ వర్క్ విద్యార్థులు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ అసిస్టెంట్ ప్రొ॥ డా. యం.గాలెన్న, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రామ్మూర్తి, ఎమ్మెస్ డబ్ల్యూ విద్యార్థులు సునీత, ఎండి అఫ్రీన్, ఈశ్వరి, రేణుక, స్వాతి, అఫ్రీన్ బేగం, సరస్వతి, హర్షిత, శేఖర్, పవన్ కుమార్, సుధాకర్, నారా దత్తు, అశోక్, కె.శివ భరత్ బాబు, రాజు, ఏ.శివ, సునీత, నవీన్, బుగ్గష్, తదితరులు పెద్ద మొత్తంలో అందరూ పాల్గొన్నారు.



శిల్పారామంలో పియు బృందం

## రాజీ మార్గమే రాజ మార్గం

**జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 29 ప్రభాతవార్త:** రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో భారీగా కేసులు పరిష్కరమైనట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్‌అదాలత్‌కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 1718 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ 39 కేసుల్లో రూ.8.25 లక్షలు రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని జిల్లా ఎస్పీ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 1718కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 310, పెట్టి కేసులు 870, డ్రంకెన్ అండ్ డ్రైవ్‌కేసులు 499, సైబర్ కేసులు39 పరిష్కరించడం ద్వారా రూ.8,25,319లు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 31 లోపు ప్రాపర్టీ టాక్స్ చెల్లించాలి

**జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి వెల్లడి**

**జడ్చర్ల, మార్చి 29, ప్రభాతవార్త :** 2025,26 ఆర్థిక సంవత్సరం మార్చ్31తో ముగుస్తున్నందున ప్రాపర్టీ టాక్స్ బకాయిలు ఉన్నవారు మార్చి 31 లోగా వార్డ్ బిల్ కలెక్టర్, మునిసిపల్ కార్యాలయం లేదా ఆన్లైన్‌లో చెల్లించాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లేని యెడల బకాయిదారులకు పెనాల్టీ విధించబడునని కమిషనర్ తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ చెల్లించపోయినచో ఈక్రింది సమస్యలు ఎదుర్కోనవలసి వస్తుంది..1. మీ యొక్క ప్రాపర్టీ ని అత్యవసరంగా పేరు మార్పు చేయాలన్నా, కుటుంబ సభ్యుల పేరుపైన మార్చాలన్నా, లోన్ తీసుకోవలసి వచ్చినప్పుడు నో డ్యూ ఉండాల్సిందే.2. అనవసర పెనాల్టీ నుండి ఉపశమనం పొందుటకు3. ఏదైనా (రాబోయె మునిసిపల్) ఎన్నికలు పాల్గొనేందుకు ఆసక్తి కలిగినవారు, వారి కుటుంబ సభ్యులు అందరి పేరు మీద ఉన్న ప్రాపర్టీ లు టాక్స్ కట్టి ఉండాలి ( నో డ్యూ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది).4. టాక్స్ కట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత, ఇప్పుడు కాకపోయినా ఏదో ఒకరోజు అయినా తప్పక కట్టాల్సిందే, టాక్స్ కట్టకుండా తప్పించుకోవడం కుదరదు. కాబట్టి, టాక్స్ బకాయి ఉన్న ప్రతి ఒక్కరు మీ యొక్క ప్రాపర్టీ టాక్స్ పెనాల్టీ పడకముందే మార్చి 31 లోపల చెల్లించి క్లియర్ చేసుకోవాలని సూచించారు.
29ఎంబిఎన్ఆర్ 56: జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి

## ఘనంగా మట్టల ఆదివారం

**జడ్చర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** జడ్చర్లలోని బేతని యం.బి చర్చ్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేతుల్లో తాటి మట్టలు పట్టుకొని పట్టణ వీధుల్లో ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. యేసుక్రీస్తును సిలువ వేయక ముందు ఆదివారం గాడిద పై కూర్చోబెట్టి యెరూషలేము వీధుల్లో ఊరేగించిన సంఘటనను స్మరించుకుంటూ ఈ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న విశ్వాసులు హోసన్నా జయం జయం మరణాన్ని జయించిన జయశీలుడి కి జయం పాపుల రక్షకుడు యేసుక్రీస్తుకి జయం అంటూ నినాదాలు చేస్తూ గీతాలాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చ్ అధ్యక్షులు వై.ఐ. జోసెఫ్, ముఖ్య సందేశకులు రెవరెండ్ శ్రీనివాసరావు, పాస్టర్.రత్నం, పాస్టర్ ఎలీషా, సండే స్కూల్ సూపరింటెండెంట్ సౌమ్య సుశాంత్ , అసిస్టెంట్ సూపరింటెండెంట్ మెర్సీ, నాయకులు ప్రీతం, జయరాజ్, సందీప్, ఐజాక్, డ్యాని, జాన్సన్, రూబెన్, యూత్ కార్యదర్శి బన్నీ రాజ్, కోశాధికారి రవి కుమార్, ఉపాధ్యక్షులు వినయ్ , యూత్ కమిటీ సభ్యులు ప్రవీణ్ ,రూబెన్, సుస్మిత్, ప్రణీత్,క్రిస్టీ ,శాంసన్, జాన్ ఆస్టిన్ , అలెక్స్, టోనీ, జాన్, వినయ్, బన్నీ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఈఎంఆర్ఎస్ ప్రవేశ పరీక్ష

**బాలానగర్, మార్చి 29, ప్రభాతవార్త :** బాలానగర్ మండల పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న 6వ తరగతి లో ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షకు 279 మంది దరఖాస్తు చేసుకుంటే, 242 విద్యార్థులకు హాజరయ్యారు. ఈ ప్రవేశ పరీక్ష పర్యవేక్షించేందుకు ఈఎంఆర్ఎస్, హైదరాబాద్ నుండి డిప్యూటీ సెక్రటరీ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.

## ప్రోగ్రాం కోఆర్డినేటర్ల నియామకం

**మహబూబ్‌నగర్, మార్చి 29 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో యూనివర్సిటీ పీజీ కాలేజ్ ఎంఎస్సీ కెమిస్ట్రీలో అధ్యాపకుని గా పనిచేస్తున్న డా. ఏ. సుదర్శన్ రెడ్డిని ఎమ్మెస్సీ కెమిస్ట్రీ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా, ఎమ్మెస్సీ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ లో పనిచేస్తున్న డా.ఎస్ రవికుమార్ ను ఎమ్మెస్సీ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా నియమిస్తూ పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ॥ జి ఎన్. శ్రీనివాస్, పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి. రమేష్ బాబు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా.ఎన్. చంద్ర కిరణ్, పరీక్షల నియంత్రణ అధికారి డా.కె. ప్రవీణ, పిజి కాలేజ్ ప్రిన్సిపల్ డా.డి.మధుసూదన్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్ డా.ఎం.డి నూర్జహాన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన డిపిఆర్ఓ

**మహబూబ్‌నగర్, మార్చి 29, ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ప్రభుత్వ విప్‌గా ఎంపికైన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా సమాచార ప్రజా సంబంధాల శాఖ (డిపిఆర్ఓ) అధికారి శ్రీనివాస్ ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ ఎమ్మెల్యే ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి, ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా చేరవేయడంలో సమాచార శాఖ పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు సరైన సమాచారం అందేలా అధికారులు చురుకుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చారి పాల్గొన్నారు.

## తెలంగాణ లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**మహబూబ్‌నగర్, మార్చి29, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న తెలంగాణ లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్2026 కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో ఎమ్మెల్యే చురుకుగా పాల్గొని, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. సహచరఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి క్రీడలలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యం, ఐక్యత, జట్టు భావనకు ప్రాధాన్య తను చాటి చెప్పారు.

## మక్తల్ మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షులు గావినోళ్ల సుమిత్ర

**మక్తల్‌టౌన్, మార్చి 29ప్రభాతవార్త :** మక్తల్ మండల సర్పంచుల సంఘం నూతన కమిటీనిమక్తల్ మండల పరిషత్ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్పంచుల మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా నవినోళ్ళ సుమిత్రమ్మ (సంగంబండ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా రవితేజ (ఉప్పరపల్లి), ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు గౌడ్ (పంచలింగాల), కార్యదర్శిగా డి. అశోక్ (నర్సిరెడ్డిపల్లి), కోశాధికారిగా హెచ్. మహేష్ (కొండదొడ్డి) ఎన్నికయ్యారు. అధ్యక్షురాలిగా ఎన్నికైన నవినోళ్ళ సుమిత్రమ్మను మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పలువురు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సర్పంచుల సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని గవినోళ్ల సుమిత్రమ్మ తెలిపారు.

## బిఆర్ టియు కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ అరెస్టు

**జడ్చర్ల, మార్చి29 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ టియు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా శాంతియుత ర్యాలీ తలపెట్టిన నేపథ్యంలో ఛలో హైదరాబాద్ అనుమతి లేదంటూ ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు లుచేస్తున్న తరుణంలో జడ్చర్లకార్మికవిభాగం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్‌ను పోలీసులు అరెస్టుచేసి జడ్చర్ల ఠాణాకు తరలించారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో అన్నివర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఆశావర్కర్లు అంగన్‌వాడీ టీచర్లు సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బి ఆర్ టి యు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయిలో పియూ విద్యార్థుల సత్తా

(మొదటి పేజీ తరువాయి)

కళాశాలల విద్యార్థులను ఎంపిక చేయడానికి కళాశాల, జిల్లాస్థాయిలో పలు పోటీలు నిర్వహించారు వీటన్నింటిలో తనీష, వైష్ణవి, నానిప్రసాద్, సనా, ఆర్.మేఘన ప్రతిభకనబర్చారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన యూత్ పార్లమెంటులోనూ తమ వాగ్దాటితో ఆహుతులను అలరించారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. విద్య, నైపుణ్యంతో ఉద్యోగాలు ఆశించే స్థాయి నుంచి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. ఎస్ఎన్. అర్జున్ కుమార్, డా.చిన్నాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి ప్రభోత్సాహం

**దేవరకద్ర, మార్చి 29, ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని వెలసిన ఈశ్వర వీరప్పయ్య స్వామివారి బ్రహ్మోత్సవం ఆదివారం ఉదయం తెల్లవారుజామున ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకలు అలంకరణ వంటి ప్రత్యేక పూజలు చేసి విగ్రహాన్ని స్వామివారి రథంపై కూర్చోబెట్టి దేవాలయం నుంచి ఆంజనేయస్వామి దేవాలయం వరకు మహిళలు, యువకులు, తాడుతో లాగుతూ ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఆలయ పూజారులు నాగరాజు, నాగభూషణ్, పాలక మండలి సభ్యులు భజన పరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**వెల్దండ, మార్చి 29 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని గుండాల ఏకలవ్య పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసిందని పాఠశాల ప్రిన్సిపల్ సుమన్ కుమార్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ఆర్‌సిఓ కళ్యాణి పరిశీలించారు. ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొత్తం 450 మంది విద్యార్థులకు గాను 385 మంది పరీక్షకు హాజరయ్యారని, అందులో 232 మంది బాలురు, 153 మంది బాలికలు హాజరు కాగా, 65 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్ష హాజరు శాతం 85.55 నమోదైనట్లు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోడం భాస్కర్ తో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిడ్జిల్, మార్చి 29 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదం ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బోయినపల్లి గ్రామ సమీపంలో 167 వ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనము ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అతను రాంరెడ్డిపల్లి తండాకు చెందిన దేశ నాయక్ (40)గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

## గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మించొద్దని కొనసాగుతున్న అఖిలపక్ష దీక్ష

**రేవల్లి, మార్చి 29 ప్రభాతవార్త:** రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో రిజర్వాయర్ నిర్మించద్దని గత 90 రోజులుడా దీక్ష చేస్తున్నా ఎలాంటి స్పందన లేకుండా ఉండడం చాలా బాధాకరమని అఖిలపక్ష నాయకులు అన్నారు. ఆదివారంతో 91 రోజుకు దీక్ష చేరుకుందని ప్రభుత్వం స్పందించే వరకు ఇంకా ఎన్ని రోజులైనా దీక్ష విరమించేది లేదని అఖిలపక్ష నాయకులు రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సునీల్ కుమార్ , మహమ్మద్ పషా, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.
29ఎంబిఎన్ఆర్ 37: రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో 91వ రోజు కొనసాగుతున్న దీక్ష

## మొక్కజొన్న పంట నమోదు కార్యక్రమం

**రేవల్లి ,మార్చి 29 ప్రభాతవార్త :** రేవల్లి మండల వ్యవసాయ కార్యాలయంలో నేడు ఉదయం మొక్కజొన్న సాగు చేసిన రైతులు పంట వివరాలు నమోదు కార్యక్రమం ఉంటుందని ,ప్రతి ఒక్కరూ రైతు సాగు చేసిన మొక్కజొన్న పంట వివరాలను నమోదు చేసుకోవాలని, మండల విస్తీర్ణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**వెల్దండ, మార్చి 29 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని చెర్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శివాలయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి అమెరికాలో ఉంటున్న గోలి నిఖితారెడ్డి రూ.50 వేలను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సందీప్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**వెల్దండ, మార్చి 29 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 31వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ వింగ్ అధ్యక్షులు జంగిలి యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామపంచాయతీల నాయకులు తాజా మాజీ పార్టీ ప్రతినిధులు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

## బట్టలు పంపిణీ..



**జడ్చర్ల, మార్చి 29 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ 4వ వార్డు అంబేద్కర్ నగర్ (డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల) కాలనీ లో నిరుపేద మహిళలకు, చిన్న పిల్లలకు 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పెద్ది బాలకృష్ణ ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెడబుడగ జంగాల మండల అధ్యక్షుడు విభూది కాశీం, తూర్పాటి యాదయ్య, శ్రీ రాములు, విభూది విష్ణు, ఆర్య వైశ్య సంఘం నాయకులు కూన యాదయ్య గుప్తా పాల్గొన్నారు.